## సీపీఎస్ విధానం రద్దుకు కృషి చేయండి

- చంద్రబాబును కలిసి విన్నవించిన ఉద్యోగులు

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఏపీసీపీఎస్ఈఏ ఉరవకొండ జోన్ ఉద్యోగులు

రాష్ట్రంలో సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరణకు కృషి చేయాలని మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్ర ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయు డుకు సీపీఎస్ ఉద్యో గులు విన్నవించారు. రా కదలిరా కార్యక్రమంలో పాల్గొనడానికి ఉరవకొండకు వచ్చిన చంద్రబాబును ఆదివారం ఉదయం ఏపీసీపీఎస్ఈఏ ఉరవకొండ జోన్ ఉద్యోగులు కలిసి ఈ మేరకు వినతిపత్రం అందించారు. దేశంలోనే మొదటిసారిగా రాష్ట్రంలో ఫ్యామిలీ పెన్షన్, గ్రాట్యుటీ అమలు చేశారని కొనియాడారు. పాత పెన్షన్ విధానం అమలు అయ్యేలా చేసి రాష్ట్రంలోని 3 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీసీపీఎస్ఈఏ జిల్లా అదనపు కార్యదర్శి శర్మస్, రా ష్ట్ర కౌన్సిల్ సభ్యులు హరి, నాయకులు యుగంధర్, చంద్ర, పూల బాషా, వేణు, గంగాధర్, వెంకటస్వామి, జగన్నాథ్, పోతురాజు, వలి, మోహన్, రామాంజి, అంజి, మునిస్వామి, సురేష్, అమరేంద్ర తదితరులు ఉన్నారు.

## ఏపీటీఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు ఎస్.తిప్పయ్యకు ఘన సన్మానం

- జిల్లా విద్యా సదస్సులో సన్మానించిన జిల్లా కార్యవర్గం

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త



ఏపీటీఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షులు ఎస్.తిప్పయ్యను సన్మానిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) జిల్లా పూర్వ అధ్యక్షులు, విడపనకల్లు మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్ప య్యను ఫెడరేషన్ జిల్లా శాఖ ఘనంగా సన్మానించింది. ఆదివారం అనంతపు రం ఆర్ట్స్ కళాశాలలో జరిగిన ఏపీటీఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశం, విద్యా సదస్సుకు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ ఛైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్‌పర్సన్ లిఖిత ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్.తిప్పయ్యకు ముఖ్య అతిధులు శాలువాకప్పి పూలమాలతో సన్మానించి జ్ఞాపికను అందించారు. ఎస్.తిప్పయ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడిగా విశిష్ట సేవలందించి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మంజుల, కార్యదర్శులు రవికుమార్, నరసింహులు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశులు, సిరాజుద్దీన్, అసోసియేట్ ప్రధాన కార్యదర్శి హనుమప్ప, ఉపాధ్యక్షులు సాకే భాస్కర్, ప్రత్యేక ఆహ్వానితులు నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఊరేగింపు

- అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో భారీ ప్రదర్శన

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త



నూతనంగ ఏర్పాటు చేస్తున్న రాజ్యాంగ నిర్మాత డా॥బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

పట్టణంలోని 3వ వార్డు జోగప్పబావి వీధిలో నూత నంగా ఏర్పాటు చేస్తున్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అం బేద్కర్ విగ్రహ ఊరేగింపు ఆదివారం పట్టణం లో అట్టహాసంగా జరిగిం ది. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డు నుండి డప్పువాయిద్యాల నడుమ బాణా సంచా పేల్చుతూ ట్రాక్టర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని పట్టణ ప్రధాన వీధుల గుండా ఊరేగించి ప్రతిష్టాపన ప్రదేశానికి తరలించారు. నెలరోజుల్లోపు విగ్రహ ప్రతిష్టాపన చేస్తున్నట్లు సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, జీవీహెచ్ఎస్ఎస్ వ్యవస్థాపకులు మీనుగ గోపాల్, కోనాపుర ం ఎర్రిస్వామి, లత్తవరం చంద్రశేఖర్, అంబేద్కర్ యువజన సంఘం బాధ్యులు గంగోల రాజు, మోహన్, కృష్ణ, తేజ, చాముండేశ్వరి, హరి, కిశోర్, అజిత్, సురేష్, సాయిగిరి, కార్తీక్, చైతన్య, భవాని, హరినాథ్, హనుమేష్, సూర్యనారాయణ, రంగముని, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోవిడ్-19 వాక్సికేషన్‌పై అవగాహన సదస్సు

- కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని మహాత్మా డిగ్రీ, జూనియర్ కళాశాల ఆధ్వ ర్యంలో మండల పరిధిలోని లత్త వరం, లత్తవరం తండా గ్రామాల్లో జరుగుతు న్న ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం 4వ రోజు ఆదివారం ఆయా గ్రామాల్లో కోవి డ్-19 వాక్సినేషన్, బూస్టర్ డోస్‌పై వాలంటీర్లు అవగాహన సదస్సులు నిర్వహించారు. కోవిడ్ మహమ్మారి రూపాంతరం చెంది ప్రజలపై ప్రభావం చూపుతూనే ఉందని ప్రజలు తప్పక వాక్సిన్ వేయించుకోవాలని ఇప్పటికే వాక్సిన్ వేయించుకున్నవారు బూస్టర్ డోస్ తీసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహాత్మా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ యం.బసవరాజు, ఏఓ డా॥కె.కె.ప్రసాద్, సీనియర్ అధ్యాపకులు సంపత్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమన్న, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కె.సత్యనారాయణ, సంపత్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల అధికారులు, శ్రీ క్షేత్రం నిర్వాహకులు మహేశ్వరానందగిరి స్వామి

## జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా సాకే పురుషోత్తం

- నియామక ఉత్తర్వులు వెలువరించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు

ఉరవకొండ, జనవరి 28 ప్రభాతవార్త



జీవీఎస్ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాకే పురుషోత్తం

జీవీఎస్ఎస్ (గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉరవకొండ పట్టణానికి చెందిన సాకే పురుషోత్తం నియమితులయ్యారు. శనివారం అనంతపురం విద్యుత్ నగర్‌లోని జీవీఎస్ఎస్ కార్యాలయంలో జరిగిన కోర్ కమిటీ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్‌నాయక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సాకే పురుషోత్తం మాట్లాడుతూ తనపై నమ్మకముంచి రాష్ట్ర కోర్ కమిటీలో స్థానం కల్పించి ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు శివశంకర్‌నాయక్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన విద్యార్థి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గిరిజన విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాలు గడిచిపోగా నేటికీ గిరిజనులు అన్ని రంగాల్లోనూ వెనుకబడి ఉన్నారన్నారు. గిరిజనలు ఆర్థికంగా, రాజకీయంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందేలా తన వంతు కృషి చేస్తానన్నారు.

## షర్మిల సమావేశానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

అగళి, జనవరి 28 ప్రభాతవార్త

ఆదివారం సాయంత్రం 6 గంటలకు అనంతపురంలో జరిగే కాంగ్రెస్‌పార్టీ సమావేశానికి ముఖ్య అతిథులుగా పిసిసి అధ్యక్షులు షర్మిలారెడ్డి హాజరు అవుతారని, ఆ సమావేశానికి అగళి మండలం నుంచి కాంగ్రెస్ పార్టీ నేతలు తరలి వెళ్లారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రాజ్‌కుమార్, బి.బ్లాక్ అధ్యక్షులు త్యాగరాజు, యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, కన్వీనర్ లోకేష్ ఆధ్వర్యంలో సమావేశానికి తరలి వె ళ్లారు. రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటుతుందని తెలిపారు.

## జయహో బిసి సదస్సును విజయవంతం చేయండి

అగళి, జనవరి 28 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళి క న్యకా పరమేశ్వరి క ళ్యాణ మంటపంలో ఈ నెల 30 (మంగళవారం) 10:30 గంటలకు జయహో బిసి సదస్సును నిర్వహిస్తామని, జిల్లా కురుబ సాధికార తెలుగుదేశం పార్టీ సాధికారక సంఘం అధ్యక్షులు గోవిందు, కన్వీనర్ కుమారస్వామి తెలిపారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం వద్దకు మండలంలోని కార్యకర్తలు, నాయకులు, మాజీ ఎంపిపిలు, సర్పంచులు, జడ్పిటిసిలు, అనుబంధ సంస్థ నాయకులు, తెలుగుదేశం పార్టీ కండువాను ధరించి అక్కడకు చేరుకోవాలని అక్కడి నుంచి కళ్యాణ మండపం వద్దకు చేరుకుని సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉ పాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## స్థోళ్ళు నాటారు... విద్యుత్ లైన్‌లుమరిచారు

శ్రీసత్యసాయిజిల్లా(వైద్యం), జనవరి 29, ప్రభాతవార్త



వైర్లు లాగకపోవడంతో మొండిగా కనిపిస్తున్న విద్యుత్ స్థంభాలు

పుట్టపర్తి అర్బన్ పరిధిలోని ప్రశాంతి గ్రామ్‌లోని శివాలయం వీధిలో దాదాపు 200 గృహాలు ఉన్నాయి. అయితే కాలనీ వాసులకు విద్యుత్ సౌకర్యం కల్పించాల్సిన అధికారులు విద్యుత్ స్థంభాలు నాటారే కానీ వాటికి విద్యుత్ వైర్లు లాగడం మరచి పోయారని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సంవత్సర కాలం కావస్తున్నా విద్యుత్ అధికారులు కానీ,మున్సిపాలిటీ వారు కానీ పట్టించుకోవడం లేదన్నారు. అలాగే కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇబ్బందులు పడుతున్నామని, మంచినీరు సరఫరా చేసే బోరు బావి మోటార్లు చెడిపోవడంతో మంచినీటి సరఫరా కూడా జరగడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మౌళిక సదుపాయాలను సమకూర్చడంలో విఫలమయ్యారని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. తమ బాధలను అర్థం చేసుకొని ఇప్పటికైనా మాకు మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆ కాలనీ వాసులు కోరుతున్నారు.

## జూదరులు అరెస్టు కేసు నమోదు

అగళి,జనవరి 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని కోడిపల్లి సరిహద్దులో పేకాట జూదం ఆడుతున్న ఏడు మందిని ఎస్ఐ లావణ్య, ఏఎస్ఐ శ్రీరాములు, సిబ్బంది అరెస్టు చేసి జూదరుల నుంచి 3,650 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. శనివారం రోజు కసాపురం పొలిమేరలో పేకాట జూదం ఆడుతున్న వారిపై మెరుపు దాడులు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలో పేకాట, మట్కా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక రవాణా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లావణ్య హెచ్చరించారు.

## అక్రమ మద్యం పట్టివేత

- నిందితున్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ధర్మవరం, జనవరి 28 ప్రభాతవార్త

పట్టణంలో కూరగాయల మార్కెట్ దగ్గర బోయ వీధిలో నివాసం ఉంటున్న ఆత్మకూరు ముత్యాలు 43 ఆంధ్ర మ ద్యం 34 బాటిళ్ల యూరియా సంచులో వేసుకుని అక్కడ నిలబడి ఉండగా గమనించిన స్థానికులు మా సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో పారిపోవడానికి.. ప్రయత్నిస్తుండగా సదరు ఆత్మకూరు ముత్యాలును పోలీసులు అదుపులోకి తీసుకొని మద్యం స్వాధీన పరు చుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఒకటవ పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. పట్టణంలో ఎక్కడైనా మద్యం అమ్ముతున్న రవాణా చేసిన గంజాయి గుట్కా పేకాట ఇలాంటి మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే 94400796831 సమాచారం తెలపగలరని సమాచారం తెలిపిన వారి గోప్యంగా ఉంచబడునని నిందితున్ని పట్టుకున్న కానిస్టేబుల్ ఉమా శంకర్, రాజప్పలను పట్టణ సిఐ సుబ్రహ్మణ్యం అభినందించారు.



నింధితున్ని మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

## సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ బలం

-ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి



పార్టీలోకి చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

పుట్టపర్తి రూరల్,జనవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమమే వైసిపి ప్రభుత్వం బలమని శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఓడిసి మండలం సున్నంపల్లి గ్రామ పంచాయతీలోని పెద్దగుట్లపల్లికి చెందిన పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలోకి చేరారు. అందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్హన్ రెడ్డికే దక్కుతుందన్నారు. చేపట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు చూసి పలువురు పార్టీలోకి చేరుతున్నారన్నారు. పార్టీలోకి చేరిన వారిలో వడ్డె వేపన్న, శ్రీనివాసులు,జయమ్మ, పల్లపు రమణమ్మ, చల్ల లక్ష్మినారాయణ, అంజప్ప, జెరిపిటి వెంకటస్వామి, తదితరులు సుమారు 30 కుటుంబాల వారు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చేసిన అభివృద్ధిని చూసే వైఎస్ఆర్‌సిపిలోకి చేరినట్లు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి తమవంతుగా కృషిచేస్తామన్నారు.

## మరణంలోనూ వెలుగు నింపిన నేత్రదాత

ధర్మవరం, జనవరి 28 ప్రభాతవార్త



నేత్రదానం చేస్తున్న దృశ్యం

ధర్మవరం పట్టణం గుడ్ షెడ్‌కొట్టలు చెందిన అంకాలమ్మ(79) వైఫ్ ఆఫ్ లేట్ పుల్లయ్యనాయుడు ఆదివారం ఉదయం మరణించగా విశ్వదీప సేవా సంఘం వారు వారి కుటుంబ సభ్యులకు నేత్ర దానంపై అవగాహన కల్పించి వారి కుటుంబ సభ్యుల సహకారంతో విశ్వదీప సేవా సంఘం ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ, హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ నాగరాజు నేత్రాలను సేకరించడం జరిగింది. నేత్రదానానికి సహకరించిన కుటుంబ సభ్యులకు విశ్వదీప సేవా ట్రస్ట్ వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గాజుల సురేష్ ఉపాధ్యక్షుడు టీసీశేఖర్‌రెడ్డి, కార్యదర్శి దేవరకొండ చంద్రశేఖర్, ధనుంజయ, కేశవరెడ్డి, జుజారు రఘు సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన కొత్తమిద్దె బ్రదర్స్

-మాజీ సిఎం చంద్రబాబు సమక్షంలో పార్టీలో చేరిక కొత్తమిద్దె ఓబులేసుకు,కొత్తమిద్దె వెంకటరమణకు పార్టీ కండువా వేస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు





యల్లనూరు, జనవరి 28 ప్రభాతవార్త

యల్లనూరు మాజీ సర్పంచు కొత్తమిద్దె ఓబులేసు, యల్లనూరు మండల మాజీ జెడ్పిటిసి కొత్తమిద్దె వెంకటరమణలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఉరవకొండ పర్యటనకు ఇచ్చిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సమక్షంలో వారు టిడిపిలో చేరారు. వారికి నారా చంద్రబాబునాయుడు పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొత్తమిద్దె బ్రదర్స్ మాట్లాడుతూ యల్లనూరు మండలంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా రానున్న ఎన్నికల్లో తేదేపా గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై పోరాటం

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు



సమావేశంలో మాట్లాడుతున్న ఆంజనేయులు

ఓబుళదేవరచెరువు, జనవరి 28, ప్రభాతవార్త

భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడంలో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలయం అయా య్యని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు విమర్శించారు. ఆదివారం భవననిర్మాణ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులు భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన తరువాత పనులు లేక కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవడం ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. కనీసం ఇళ్ల లేక అద్దె ఇళ్లలో ఉంటూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికులు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోత దశలవారీ ఆందోళనా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక జిల్లా కన్వీనర్ రామచంద్ర, సిపిఐ మండల కార్యదర్శి చలపతి, కార్మికులు అంజినప్ప, రమణ, దేవేంద్ర, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

అమడగూరు, జనవరి 28 ప్రభాతవార్త

మండలంలోని శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమం లో ఆదివారం తెలుగు మహిళా నియోజకవర్గం ఉపాధ్యక్షురాలు గీతాంజలి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకురాలు అరుణజ్యోతి వృద్ధులకు చేస్తున్న సేవలను గీతాంజలి కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళ మండల అధ్యక్షురాలు మస్తానమ్మ, రత్నమ్మ, శివమ్మ, రామచంద్రమ్మ, అమరావతి, ఐ.రామచంద్రమ్మ, లక్ష్మీనరసమ్మ, లక్ష్మీదేవమ్మ, సరళమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కదిరిలో వైఎస్.షర్మిలాకు ఘన స్వాగతం

- గజమాల వేసి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



వైఎస్ షర్మిలాకు గజమాలతో స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



కాంగ్రెస్ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కరచాలనం చేస్తున్న వైఎస్.షర్మిల

కదిరి, జనవరి 28 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్.షర్మిలా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలో భాగంగా ఆదివారం తిరుపతి పర్యటన ముగించుకుని ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కదిరిలోకి ప్రవేశించారు. స్థానిక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి షానవాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కదిరిలోని జీమాన్ సర్కిల్‌లో పెద్ద ఎత్తున పాల్గొని బాణా సంచాలు కాలు ్చతూ పూల వర్షం కురిపిస్తూ క్రేన్‌తో గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, నాయకులకు అభివాదం చేస్తూ కరచాలనం చేస్తూ షర్మిల కాన్వాయ్ ముందుకు సాగింది. ఉపాధ్యాయుల సమస్యలపై, జిల్లా అధ్యక్షులు గౌస్ లాజం షర్మిలాకు వినతిపత్రాన్ని అందించారు. అక్కడి నుంచి అంబేద్కర్ కూడలిలో మాజీ ఆలయ కమిటీ చైర్మన్ శ్రీహరి ప్రసాద్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. అక్కడి నుంచి వైఎస్.షర్మిలా అనంతపురం పర్యటనకు బయల్దేరారు. వైఎస్.షర్మిలా వెంట సిడబ్ల్యూసి సభ్యులు నీలకంఠాపురం రఘువీరారెడ్డి, మాజీ పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయండి



కరపత్రాలను విడుదల చేస్తున్న మాదిగ ఉద్యోగ సంఘం నాయకులు

కదిరి, జనవరి 28 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ నెల 31న జరిగే మాదిగ ఆత్మీయ సమ్మేళనంను జయప్రదం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మాదిగ ఉద్యోగ సమాఖ్య జిల్లా అధ్యక్షులు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లాలో జరిగిన సమావేశంలో అందుకు సంబంధించి కరపత్రాలను వారు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని మాదిగ మేధావులు, ఉద్యోగస్తులు విద్యార్థులు మాట్లాడుతూ.. రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా మాదిగలు వెనుకబడ్డారని, వారిని అన్ని రంగాల్లో చైతన్యం చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31న ఉమ్మడి అనంతపురం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ భవనంలో జరిగే మహా సమ్మేళనంను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంపత్‌కుమార్, ఆనంద్, రాంప్రసాద్; నాగప్ప, శ్రీనివాసులు, నాగేంద్రనాథ్, కోల రమణ, ఆంజినేయులు, శివ, రామకృష్ణ, కళ్యాణ్, లక్ష్మన్న గంగాధర్‌లు పాల్గొన్నారు.

## తేదేపా సీనియర్ నాయకుడు రామక్రిష్ణారెడ్డి మృతి

- సంతాపం ప్రకటించిన పల్లె



ఆర్థిక సాయం అందచేస్తున్న నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 28, ప్రభాతవార్త

మండలంలోని కొండకమర్ల పంచాయితీ చెరువుమునెప్పగారిపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రామక్రిష్ణారెడ్డి(65) ఆదివారం గుండెపోటుతో మృతి చెందాడు. రామక్రిష్ణారెడ్డి మృతి చెందిన విషయాన్ని స్థానిక నాయకులు పుట్టపర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ పల్లె రఘునాథరెడ్డికి ఫోన్ ద్వారా తెలియచేశారు. కర్నూలు జిల్లా పర యటనలో ఉడడంతో అంత క్రియలకు హాజరు కాలేనని తన వంతు సాయంగా రూ 10 వేలు అందించాలని పల్లె స్థానిక నాయకులకు సూచించారు. మృతుడు భార్య వెంటరమ్మను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్వీనర్ రాజారెడ్డి, పార్లమెంటరీ తెలుగు రైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి బడిశం రామాంజినేయులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి, గ్రామ కమిటీ అధ్యక్షుడు శంకర, మాజీ డీలర్ చంద్రాయుడు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి ఇర్షాద్, సీనియర్ నాయకులు బడిశం నరసింహులు, ప్రభాకర్‌రెడ్డి, నాగిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## భవన నిర్మాణ నూతన కార్మిక సంఘం ఎంపిక



నూతన కార్యవర్గంతో సిఐటియు నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 28, ప్రభాతవార్త

మండల భవన నిర్మాణ నూతన కార్మిక సంఘాన్ని సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కుళ్లాయప్ప, శ్రీరాములుల ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద నూతన సంఘాన్ని ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా కిష్టప్ప, సహాయ కార్యదర్శిగా కేశవ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కార్మికుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కార్మికులు రవి, రమణ, సూరి, శ్రీనివాసులు, మహేష్, సురేంద్ర, చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## భార్య అదృశ్యంపై ఫిర్యాదు

పుట్లూరు, జనవరి 28 ప్రభాతవార్త

మండలంలోని కోమటికుంట్ల గ్రామానికి చెందిన షాషావలి అనే వ్యక్తి తన భార్య షేక్‌రమిజాబీ అదృశ్యంపై ఆదివారం ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు. షేక్‌రమిజాబీ గత పది రోజుల నుండి కనిపించకపోవడంతో భర్త షాషావలి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

